::: " సుందరకాండ పఠనం " - కార్యక్రమ ప్రారంభంలో ... ::: (17.07.2021)

రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు - గానం : శ్రీమతి ఎస్.పి. శైలజ

01. పల్లవి : భావించు వారలపాలి భాగ్యమితఁడు ।
ఆవల నీవల అంతర్యామి ॥ ॥ భావించు ॥

02. చరణం : ఈశ్వరేశ్వరుఁడు ఇతఁడు దివిజులకు ।
శాశ్వత మూరితి జగములకు ।
విశ్వాత్మకుఁడు ఈ వివిధ జీవులకు ।
ఐశ్వర్యము మా అంతర్యామి ॥ ॥ భావించు ॥

03. చరణం : నిత్యుఁడితఁడొకఁడె నెరిఁ కాలములకు ।
సత్యం బీతఁడు చదువులకు ।
ప్రత్యక్షం బిదె భక్త కోటికిని ।
అత్యంతము మా అంతర్యామి ॥ ॥ భావించు ॥

04. చరణం : గుణి నిర్గుణితఁడు గురుముని జనులకు ।
ప్రణవము వేదాంత పంక్తులకు ।
ప్రణుతి శ్రీ వేంకటపతి లోకులకితఁడు ।
అణురేణు పూర్ణుఁడు అంతర్యామి ॥ ॥ భావించు ॥

- - -